# ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం బెల్లంపల్లి పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు ధార కల్యాణి, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల ఇంచార్జ్ మద్దేర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు వడ్నాల స్వామి, ప్రభాకర్, పట్టణ కార్యదర్శి సల్లం సుమలత, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఇల్లందుల ఊహ ప్రసన్న, బూత్ అధ్యక్షులు మాదాసు ప్రీతం, చింతకింది లావణ్య, పుల్లూరి రాము, కోదాటి స్వర్ణలత, కోదాటి కళావతి, ఎర్రోజు శ్రీనివాస్ గౌడ్, షేక్ బాబా, సూర్య తేజ, గంపల చంద్రమౌళి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- ప్రజానావ, బెల్లంపల్లి



ప్రజా నావ, కరీంనగర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరీంనగర్ సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారు గాయత్రి దేవి ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు ధన్యవాదాలు తెలియజేసుకున్నట్టు చెప్పారు.




ప్రజా నావ, కరీంనగర్: కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం బీజేపీకొత్తపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలందించాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- నార్నూర్ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ



**ప్రజానావ, ఆలాబాద్ :** ఆసుపత్రికి వచ్చే వైద్య సిబ్బం మెరుగైన వైద్య సేవలు అంంచాలని కలెక్టర్ రాజార్షి షా అన్నారు. మంగళవారం నార్నూర్ మండలంలోని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రసూతి వార్డులను, రక్త నిల్వ యూనిట్ గని సందర్శించి పరికరాలను పరిశీలించి అవసరమైన సిబ్బంని త్వరగా నియమించి ప్రారంభించాలని అన్నారు. అనంతరం ప్రసూతి వార్డు, స్కానింగ్, మరుగుదొడ్ల శుభ్రతను పరిశీలించారు. ఆసుపత్రిలో జరిగిన సాధారణ ప్రసవాలపై వైద్య సిబ్బంని అడిగి తెలుసుకొని రిజిస్టర్ లో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. మరుగుదొడ్లు రోజూ శుభ్రం చేయాలనీ, ఎక్కడైనా డ్యామేజ్ అయితే మరమ్మత్తులు చేయించాలని అన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆస్పత్రి పరిసరాలు, మరుగుదొడ్లు తదితర వాటిని నిరంతరం శుభ్రం చేస్తుండాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి రాథోడ్ నరేందర్ , ఆర్. నరసింహ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మనోహర్,అడిషనల్ డిఎంహెచ్ఓ తదితరులు ఉన్నారు.

## రథసప్తమి సందర్భంగా సాయి భోజన్



**ప్రజానావ, బెల్లంపల్లి:** రథసప్తమి అంతర్జాతీయ మానవ సౌభ్రాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి,జేరిపోతుల చంద్రకళ . డి.మధుకర్ సేవకులు ఈగురపు భాస్కర్, పోతరాజుల తిరుపతి, కాడపాక మహేందర్, పేరం రమేష్, ఆరెల్లి కుమార్, ఎస్ డి జిలాని, దాగం తిరుపతి, దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.



## రెడ్డి బిడ్డలను కించపరిస్తే ఊరుకోం

**ప్రజానావ, బెజ్జంకి:** రెడ్డి బిడ్డలను కించపరిచేలా మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతామని రెడ్డి జెఏసి నాయకులు తీన్మార్ మల్లన్నను హెచ్చరించారు. బెజ్జంకి మండల రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న రెడ్డిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘ నాయకులు మాట్లాడుతూ వరంగల్ బిసిల సభలో తీన్మార్ మల్లన్న ఒకే సామాజిక వర్గాన్ని అనగా రెడ్డిలపై నోటికివచ్చినట్లు మాట్లాడం, మంచిది కాదని, ఇకముందు ఇలాంటి పిచ్చి మాటలు మాట్లాడితే తీవ్ర పరిణామాలు చూడ వలసి వస్తుందని హెచ్చరించారు. పెద్దల సభలో ఉన్న వ్యక్తికి రాజ్యాంగం పైన అవగాహన లేకపోవడం బాధాకరమని, సమాజానికి పట్టిన చీడపురుగు మల్లన్న అని, రాజకీయ లబ్ధికొరకు ఇష్టమొచ్చినట్లు రెచ్చగొట్టే విదంగా మాట్లాడటం మానుకోవాలని, మంచి బుద్ధి ని ప్రసాదించుమని బాబా సాహెబ్ అంబేద్కర్ ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల రెడ్డి జెఏసి నాయకులు ముక్కిస తిరుపతిరెడ్డి,దుంబాల రాజా మహేందర్ రెడ్డి,నారెడ్డి సుదర్శన్ రెడ్డి,చెన్నడి సుధాకర్ రెడ్డి,ఐలేని శ్రీనివాసరెడ్డి,కవ్వ లింగారెడ్డి,ముక్కిస రాజిరెడ్డి,కిష్టారెడ్డి,మిట్టపల్లి మహేందరరెడ్డి,మిట్టపల్లి రాజిరెడ్డి,రాజిరెడ్డి,జగన్ రెడ్డి,పాకాల కృష్ణారెడ్డి,ఐలేని మహేందరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి పులి కలకలం



**ప్రజానావ, బెల్లంపల్లి:** ఆరు రోజులుగా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామం బుగ్గగూడెం పరిసర ప్రాంత ప్రజలను హడలెత్తించిన పెద్దపులి పాదముద్రలను పెద్దనపల్లి రెవెన్యూ ఏరియాలో గుర్తించినట్లు అధికారి పూర్ణచందర్ తెలిపారు. మంగళవారం ఉదయం ఏరియాలో మంచిర్యాల అటవీశాఖ అధికారితో కలిసి పాద ముద్రలను గుర్తించామన్నారు. ఆయనమాట్లాడుతూ. పులి సంచారం నేపథ్యంలో సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బెల్లంపల్లి పరిస ప్రజలు పులి అనగానే అడలెత్తిపోతున్నారు, అడవి అధికారులు త్వరగా పులిని పట్టుకొని , ప్రజలకు సహకరించాలని , అడవిని అనుకొని తమ భూములు ఉన్నాయని వాటి సంరక్షణ చేసుకోవాలంటే చాలా భయంగా ఉందని అక్కడి వ్యవసాయ దారులు, కూలీలు పని చేయడానికి భయపడుతున్నారని, వారు తెలిపారు. ఇప్పటికైనా అడవి అధికారులు త్వరగా పులిని పట్టుకొని తమ భయాన్ని పోగొట్టాలని వారు తెలిపారు.

## మల్లన్న సాగర్ పెండింగ్ పనులు ప్రారంభం



**ప్రజానావ, దౌల్తాబాద్:** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న మల్లన్న సాగర్ కాలువ పనులను అధికారులు ప్రారంభించారు. పట్టేదారుడైన భీమయ్యగారి లింగం, వారి కుటుంబ సభ్యులు పనులను అడ్డుకోవడానికి ప్రయత్నం చేయగా, వారిని పోలీస్ సిబ్బంది అదుపులోకి తీసుకొని స్థానికంగా అధికారులు నచ్చజెప్పి అక్కడి నుండి వారిని పంపించారు. వారికి పంట నష్టపరిహారం ఇప్పిస్తామని స్థానిక తహసీల్దార్ హామీ ఇచ్చారు. ఈ కాల్వపనుల దగ్గర చుట్టుపక్కల రైతులు, వ్యవసాయదారులు గ్రామ పెద్దలు,ప్రజలు అందరూ పాల్గొని కాల్వపనులకు సహకరిస్తున్నారు.

## సీఎంఆర్ఎఫ్‌చెక్కుల పంపిణీ



**ప్రజానావ, దౌల్తాబాద్:** కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇన్‌చార్జి శంకు శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు షేక్ సాఫీయాకు 30 వేల, రాములమ్మకు 60 వేల, శేఖర్‌కు 32500లు సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులు మంజూరు కాగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాముడు అందించారు. ఈ కార్యక్రమంలో బండారు లాలు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ అధికారిగా భారతి

**ప్రజానావ, సిరిసిల్ల:** జిల్లా పరిశ్రమల శాఖ ఏడీ భారతికి మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆమె జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మైనార్టీ సంక్షేమ శాఖ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు జిల్లా అధికారులు కలిసి పుష్ప గుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఇది సామాన్యుల బడ్జెట్



**ప్రజానావ, బెజ్జంకి:** దేశ స్థితిగతిని మార్చే విధంగా ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్,వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వం అడుగులు వేశారని బీజేపీ మండల అధ్యక్షులు కొలిపాక రాజు తెలిపారు. బడ్జెట్ లో రక్షణ ,విద్య ,వైద్యం వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. ప్రతిపక్షాలకు, కొన్ని వర్గాలకు భయం కలిగించిందని తెలిపారు.

## మల్లన్నకు సమాధానమివ్వాలి

**ప్రజా నావ, కరీంనగర్ :** తెలంగాణలో కులగణన సర్వే చేపట్టామని, దేశానికే రోల్ మోడల్ గా కుల సర్వే నిలుస్తుందని సీఎం, మంత్రులు ప్రగల్భాలు పలుకుతుంటే, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కులగణన సర్వే పెద్ద బోగస్ అని లెక్కలతో సహా చూపెట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుందని, దీనిబట్టి చూస్తే కాంగ్రెస్ 150 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చుచేసి ఏం సాధించిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. దాదాపు 21 లక్షల బీసీలు తగ్గారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లేవనెత్తిన ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.



